# పులివేషాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పులివేషం చాలా ప్రసిద్ధిగాంచింది. దసరా పండుగప్పుడు ఈ వేషం వేయుదరు. మొహరం పండుగలప్పుడు కూడా ఈ వేషం వేయబడును. అనగా హిందువులు, ముస్లిమ్ కళాకారులు ఎంతో ఉత్సాహంతో ఈ వేషధారణ చేసి ప్రదర్శించెదరు. హిందూ, ముస్లింల ఐక్యతకు ఈ వేషం ఎంతో తోడ్పడుచున్నది. ఈ వేషం ఊరి వీధులలో ప్రదర్శించబడును. ఎవరికైనా జబ్బుచేసినప్పుడు తనకు జబ్బు తగ్గినచో పులివేషం అమ్మవారి ఉత్సవములో వేసెదనని మొక్కుకొందురు. వారు కోరిన విధంగా జబ్బు తగ్గినయెడల వచ్చే పండుగలో పులివేషము కట్టి వారి మ్రొక్కు చెల్లించుకొందరు.

ఈ నృత్యానికి వాద్య సహకారంగా తంబుర, డప్పులు, తాషా, బాకా ఉపయోగించబడును. ఈ నృత్యంలో (1) పులిని వేటగాడు వేటాడి చంపుట. ఇందులో ఇద్దరు వేటగాళ్ళు ఉండెదరు. (2) పులి ఇంకొక పులి, ఒకదానిపై ఇంకొకటి కలబడుట (3) పులి పిల్లను ఎలుగుబంటి గాయంచేయుట. పులిపిల్ల, తల్లి ఎలుగుబంటిపై కలియబడి ఎలుగుబంటిని చంపుట మొదలయినవి.



ఈ నృత్య కళాకారులకు వేషం వేసికొనుటకు చాలా సమయం పట్టును. వళ్లంతా పసుపు వార్నీస్ పూసుకొని దానిపై నల్లటి చారలు వేయబడును. ముఖానికి పులి తలరూపము (అట్టతో చేసినవి) తొడగబడును. తోకపెట్టబడును. ఈ కళాకారులు పిల్లి మొగ్గలు, పెద్ద గంతులు వేయుటలో నేర్పరులు. ఆట మొదలుపెట్టి చేయుచున్న కొద్ది రకరకాల దరువులతో డప్పులు ఇతర వాద్యాలు కొడుతూ ఉంటే ఆ దరువులకు దీటుగా నృత్యం ప్రదర్శించుట అంతతేలికైన విషయం కాదు. ఎంతో క్లిష్టమైంది.

ఈ నాట్యం ముఖ్యంగా పిల్లలను మరియు పెద్దలను అలరించును.